

25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 259 మంగళవారం 05 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ



**2020 ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసులో ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌కు చుక్కెదురు**

**వీరిద్దరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**ప్రాథమిక ఆధారాలున్నాయని, ఉపా చట్టం నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి**

**ఇదే కేసులో ఐదేళ్లుగా జైలులో ఉన్న మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు**

న్యూఢిల్లీ,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
2020లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్న ఆరోపణలతో నమోదైన కేసులో విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీంకోర్టులో చ్చుదురైంది. వీరిద్దరూ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అయితే, ఇదే కేసులో ఐదేళ్లకు పైగా జైలులో ఉన్న గల్ఫిషా ఫాతిమా,మిగతా 2లో...





# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

## గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలలో సీఎం చంద్రబాబు

**రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి**

**ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం**

**గుంటూరుజనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. మిగతా 2లో...



## నా పంచాయతీ ఆత్మగౌరవం కోసమే



### వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

**బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు**

**ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు**

**హరీష్ రావు అవినీతికి అంతు లేదు**

**సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి**

**కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్**

**ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు**

**కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి**

హైదరాబాద్,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం**



న్యూఢిల్లీ,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు.మిగతా 2లో...

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిలీ**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. మిగతా 2లో...



## ఓఎన్‌జిసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

### భారీగా ఎగిసిపడ్డ మంటలు -అప్రమత్తం అయిన అధికారులు



అంబేడ్కర్ కోనసీమ,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు.

## 'పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం

**గోదావరి ట్రిబ్యూనల్ నిబంధనలను ఉల్లంఘించిన ఏపీ**

**అనుమతులివ్వరాదని వివిధ కేంద్ర విభాగాలకు లేఖలు**

**హరీశ్‌రావు లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు**

**ఈనెల 12న సుప్రీంకు స్వయంగా హాజరవుతా**

**: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటా మని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. సోమవారం శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ)1980 అవార్డ్‌తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలను ఉల్లంఘించడ మేనని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గత సమాచారం కోసం పంపినది మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సష్టించేందుకుమిగతా 2లో...



## మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి

**ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా**

**ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం**

**ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు**

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం**



హైదరాబాద**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**:మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు.



## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# నూతన సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం




**స్టేషన్ ఘన్ పూర్/ /జనవరి 5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఇప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా ఎన్నికయినా సర్పంచ్ మందపురం రాణి అనిల్ ను,ఉపసర్పంచ్ లింగన బోయిన రాజును వార్డు సభ్యులను పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులచే పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానం చేయనైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మందపురం రాణి అనిల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మా పై ఉంచిన అపారమైన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తామని, గ్రామ భవిష్యత్తుకు పాటుపడుతాం అన్నారు ప్రతి సమస్యకు పరిష్కారంగా నిలిచి, ప్రతి వర్గానికి న్యాయం చేసి,ప్రతి ఒక్కరికి భరోసాగా నిలుస్తామని అన్నారు. గ్రామ చరిత్రలో మార్పు తీసుకొచ్చి గతానికి భిన్నంగా నిలుస్తామని, పాఠశాలను ఆదర్శ వంత మైన పాఠశాలగ తీర్చిదిద్దు తామని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మీ సేవ గ్రామానికి వెలుగై మీ పాలన అభివృద్ధి కి దారి చూపాలని, పాఠశాల అభివృద్ధి దోహద పడాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగనబోయిన రాజు, వార్డు సభ్యులు మంద లావణ్య, పిట్టల లావణ్య, లింగనబోయిన హరిష్మ, అన్నెపు కల్పన, పోలాస పద్మాకర్, నాగబండి సంతోష్, కత్తుల రాజయ్య, జీడీ సంజీవ, సింగపురం యాకలక్ష్మ, మంద మహేందర్, కత్తుల యాదమ్మ, ఉపద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ కాంగ్రెస్ అధ్యక్షుడిని నియమించాలి

## .బీసీ సెల్ జిల్లా నాయకుడు తాటికొండ సంపత్ యాదవ్



**స్టేషన్ ఘన్ పూర్ /జనవరి5 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామశాఖ అధ్యక్షుడిని నియమించాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా నాయ కుడు తాటికొండ సంపత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటికొండ గ్రామంలో ప్రస్తుతం ఉన్న గ్రామ శాఖ అధ్యక్షుడు మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ఖాళీగా ఉన్న గ్రామ శాఖ అధ్యక్షుడిని నియమించాలని కాంగ్రెస్ అధిష్టానంను కోరారు.గత కొన్ని సంవత్స రాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పని చేసినవారికి అవకాశంకల్పిస్తే మరింత ఉత్సాహం గా పనిచేస్తారని అన్నారు.

# అంగరంగ వైభవంగా

## శ్రీ మల్లికార్జున స్వామి బండారి సమర్పణ



**వర్ధన్నపేట/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** శ్రీ ఐనవోలు మల్లికార్జున స్వామి వద్ద అశేష భక్తజన మధ్య బండారి సమర్పణ ఘనంగా జరిగింది. ఈ పవిత్రోత్సవాన్ని శ్రీ లక్ష్మ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు తమ ఇండ్ల నుండే నెత్తిన గంపలతో పసుపును తీసుకువచ్చి, నిష్టభక్తితో స్వామి కింద ముడుపులు చెల్లించారు. మల్లికార్జున స్వామి స్మరణలో భక్తులు అపారమైన భక్తి చూపి వేడుకకు రంగు చేర్చారు.భక్తి ర్యాలీతో ఊరంతా ఉత్సవ వాతావరణంసమర్పణకు ముందే వేలాది మంది భక్తులు కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి స్వామి దర్శనానికి చేరుకున్నారు. మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజనాల మధుర స్వరం మధ్య సాగిన ర్యాలీ స్థానికులను కూడా ఆకట్టుకుంది.సేవా సమితి ఆధ్వర్యంలో బండారి సమర్పణర్యాలీ అనంతరం భక్తులు స్వామి కింద బండారిని సమర్పించి, మొక్కులు తీర్చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు నవీన్ మరియు వివిధ ప్రాంతాల భక్తులు ముఖ్యంగా పాల్గొన్నారు.భక్తజన మధ్య ఘనంగా జరిగిన ఈ బండారి సమర్పణ, స్వామి దర్శనానికి వచ్చిన వారందరికీ మధురమైన అనుభూతిని కలిగించింది. వర్ధన్నపేట నగరంలో ఈ ఉత్సవం సాంప్రదాయ భక్తి కలసిన రంగవతరణను చూపించింది.

# గుడుంబాను అరికట్టాలని కోరుతూ

# సర్పంచ్ వినతి పత్రం అందజేత



**రాయపర్తి/జనవరి5(జర్నలిస్ట్ వార్త):**సామాన్య ప్రజలను బలితీసుకుంటున్న గుడుంబాను అరికట్టాలని కోరుతూ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి,పంచాయితీ కార్యదర్శి వినోద్ కుమార్ గ్రామ యువత వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మడం వలన యువత గుడుంబాకు బానిసలవుతున్నారని అన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, అందువల్ల చిన్న వయస్సులోనే భర్తలను కోల్పోయి ఎంతోమంది మహిళలు వితంతువులు అవుతున్నారని అన్నారు.ఈ గుడుంబా వల్లన అనేక మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారుతున్నారని అన్నారు.గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలను బలితిసుకుంటున్నా ఈ గుడుంబా మహమ్మారిని పై అధికారుల దృష్టికి తిస్కుల్లి వెంటనే అరికట్టి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలి అని కోరారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దళితరత్న ఐత సంపత్,మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహుమూద్,యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు గారే వెంకటస్వామి,యువజన సంఘాల నాయకులు గారే నరేష్,గారే విష్ణు, ఐత రఘువరున్, ఐత గౌరీ రాకేష్,ఐత గౌరీ సతీష్ తతితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు జన్నపురెడ్డి పరామర్శ





**భీమదేవరపల్లి/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. మల్లారం గ్రామంలో బర్రె బసవ రెడ్డి మరణించగా వారి కుమారులైన బర్రె సురేందర్ రెడ్డి,రమణా రెడ్డిలతో మాట్లాడి బసవ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇటివల మరణించిన గోపగాని ఎల్లయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లయ్య గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపగాని తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుడెల్లి యాదగిరి, వార్డ్ మెంబర్ సురేష్, హరీష్ నేత, కొత్తపల్లి వంశీ, గిరి అభిజ్ఞాన, నరసింహ స్వామి, గుర్రం రాజేష్, రొంటాల బన్నీ, గోపగాని నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి సర్పంచుల ఫోరమ్ ఏకగ్రీవం

## అధ్యక్షుడిగా ఎన్నికైన కేతిరి లక్ష్మరెడ్డి



**భీమదేవరపల్లి/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో సర్పంచులు మండల ఫోరమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని ముస్తఫాపూర్ బిఆర్కే ఫంక్షన్ హాల్ లో సర్పంచులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరమ్ ఎన్నిక చేపట్టారు. గాంధీనగర్ ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మరెడ్డిని సర్పంచుల ఫోరం మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరిచారు. సమావేశానికి హాజరైన సర్పంచులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్, బోయినీ మహేష్, గజ్జల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్, సంయుక్త కార్యదర్శిగా నేతల మోహన్, కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్, కొర్ర గోపాల్, వంగ తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్, కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గద్దం సుజాత రఘుపతి రెడ్డి, పూరడి భారతి జైపాల్ రెడ్డి, గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి, భూక్య సునీత, మణికంత, ముద్దసాని మమత సదానందం, సిద్దమల్ల రమా రమేష్, మేకల వెంకన్న, బొల్లి మానస ప్రశాంత్ గౌడ్, గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం ఆదరి రవీందర్, ఊసకోయిల ప్రకాష్, డబ్బా శంకర్, పిడిశెట్టి కనకయ్య, మాడుగుల గోపి, కంకల సమ్మయ్య మాడుగుల చింటూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సహకారంతో గ్రామాలను అభివృద్ధి పరుచుకునే విధంగా సమిష్టి కృషితో ముందుకెళ్దాం అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మరెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందుల రాజనారాయణ

## మృతుడి కుటుంబానికి బియ్యం ఉందజేత



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మోడ ల్ కాలనీ లో నివాసం ఉంటున్న గట్టు రాకేష్ ఇటీ వల ఖమ్మం బైపాస్ రోడ్డులో కారు యాక్సిడెంట్లో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు, యువ నాయకుడు ఇల్లందుల రాజనారయణ సోమవారం మృతుడికుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని అన్నారు. మృతుడు రాకేష్ తండ్రి గట్టు కరుణాక ర్ ను ఓదార్చి 100 కిలోల బియ్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పులి శ్రీనివాస్, ఇల్లం దుల ప్రసాద్, ఇల్లందుల మోహన్, చట్ల రాజ్ కుమార్, చట్ల రామ్ కన్నా, పులి వినయ్, గట్టు సురేష్, ఇల్లందుల రాజు, ఉమ్మగొని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కావేరి సీడ్స్ అధినేతతో బొల్లోనిపల్లి వాసుల సమావేశం

## గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి




**భీమదేవరపల్లి/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** గ్రామాభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ కావేరి సీడ్స్ అధినేత గుండవరపు భాస్కరరావుతో బొల్లోనిపల్లి ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సోమవారం సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని కావేరి సీడ్స్ ప్రధాన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భాస్కరరావు హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోనెల సంపత్, అరకాల రాజు, పొన్నం వనజ రాజు, ఉపసర్పంచ్ బొల్లి సుమన్, వార్డు సభ్యులు గోనెల అక్షత, బొల్లి కిషోర్, కొత్తగట్టు మౌనిక, బొల్లి ఊర్మిళ సన్నీల రవి, బొల్లి కుమార్, ఎర్ర మానస, గ్రామ పెద్దలు బొల్లి బుచ్చయ్య, తొర్రి కొమురయ్య, జల చంద్రమౌళి, వడ్లకొండ సంపత్, జక్కరాజు గోవిందరావు, పోల్సాని గోపాలరావు, సన్నిళ్ళ కొమురయ్య, గోనెల వెంకటేష్, ఆసరి కుమార్, వడ్లకొండ సంపత్, గోనెల శ్రీనివాస్, కొత్తగట్టు కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య







**నెక్కొండ/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ ఇనిస్టిట్యూట్లో తెలంగాణ గురుకుల టాలెంట్ టెస్ట్ -2026 ను నిర్వహించడం జరిగినది, టాలెంట్ టెస్ట్ కు వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ,కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట జిల్లాల నుండి 118 మంది విద్యార్థులు పోటీ పరీక్షకు, 150 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యను మించిన ఆయుధం లేదని, సమాజంలో విద్యతో ఉన్నత స్థాయికి చేరి ఆదర్శంగా నిలుస్తూ సమాజ శ్రేయస్ కొరకు నిరంతరం పాటుపడాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత విద్య ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, ఏప్రిల్ 14 తేదీ అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ విజ్ఞాన దినంగా జరుపుకోవడానికి కారణం అతడు ప్రపంచంలోనే వేల పుస్తకాలను చదివి విజ్ఞానవంతుడు అయినాడని, మీరు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలని, ఇలాంటి పోటీ పరీక్షలు మీ జ్ఞానాన్ని పరీక్షంచుకోవడానికి, ఉన్నత చదువులకు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన పెంచుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని,ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు, టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన ఎ-బి+(5వ తరగతి) విద్యార్థులకు షీల్డ్స్ మెమొంటోస్ ప్రథమ బహుమతి పోలినేని లక్ష్మ సాగరిక,ద్వితీయ బహుమతి,కంటే నక్షత్ర, తృతీయ బహుమతి కేశపాక మనేశ్వర్,చతుర్ధ బహుమతి మహమ్మద్ తల్వార్ రినాజ్, 5వ బహుమతి కొండపల్లి శాన్విక,6వ బహుమతి భూక్య స్వాతి,7వ బహుమతి మాధరబోయిన రిషిక,8వ బహుమతి బాధరబోయిన అక్షత,9వ బహుమతి భూపెల్లి అక్షత, 10వ బహుమతి మోలుగూరి రిషి,11వ బహుమతి బోడ అక్షయ,12వ బహుమతి యాసం హిమాన్స్,అదే విధంగా ఎ×-బి+(6 వ తరగతి) లో ప్రథమ బహుమతి బిర్రు వర్షిత్, ద్వితీయ బహుమతి చింతకుంట్ల నిత్య, తృతీయ బహుమతి పాల్త్య కార్తీక్ నాయక్, నాలుగవ బహుమతి కొంగర సంజయ్ దేవ్ లకు బహుకరించడం జరిగింది, అనంతరం



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్థానిక ఉపసర్పంచ్ సింగశీ శ్రావణి ప్రశాంత్,వార్డు మెంబర్స్ కందిక ఉమ వెంకన్న, మౌటం మౌనిక కృష్ణంరాజు మోహన్ ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ కందిక ఉమ వెంకన్న, మౌటం మౌనిక కృష్ణంరాజు,ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాశీకాల యాదగిరి, కల్యాణి, ఎగ్జామినేషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి అడ్మిషన్ ఇంచార్జిమనుబోతుల మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బందేల అరుణ్ కుమార్, జిల్లా సలహాదారులు కొంగర సూర్యరావు, చెన్నారావుపేట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంతెన బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు

## మృతుడు కుటుంబానికి 50కేజీల బియ్యం నిత్యవసర సరు కుల పంపిణీ చేసిన పేరెంట్స్ కమిటీ

### పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఐలపక స్వప్న



**గీసుకొండ/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** మృతుడు కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సార్ కులను సోమవారం పర్వతగిరి గురుకుల కళాశాల, పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు అందజేశారు ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఐలపక స్వప్న మాట్లాడుతూ గీసుకొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన కునమల నరేష్ అనారోగ్యంతో మృతి చెందగా పీ.ఎం. శ్రీ పర్వతగిరి సాంఘిక సంక్షమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులునిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కుటుంబ పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం, నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మాజీ వైస్ చైర్మన్: వేల్పుల కుమారస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు జన్ను కుమారస్వామి, పసునూరి భాస్కర్, బిర్రు కరుణాకర్, మాదాసి కృష్ణ, చిన్న పెల్లి రాజు, తనువుల శ్రీవిద్య, నరుకుడు స్వప్న, రవీందర్, గోనెల గౌతమి, సిర యాకోబు,ఆబర్ల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి కృష్ణ ను పరామర్శించిన విద్యా కమిటీ ...





**ఆత్మకూరు/జనవరి5(జర్నలిస్ట్ వార్త):**పీ.ఎం. శ్రీ పర్వతగిరి సాంఘిక సంక్షమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల సీనియర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు మాదాసి కృష్ణ ఈ మధ్యకాలంలో బైక్ స్కిడ్ అయ్యి స్వల్ప గాయాలు అయినా ఆ మిత్రుడ్ని సోమవారం పర్వతగిరి గురుకుల పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు పరామర్శించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు కృష్ణ స్వల్ప గాయాలయి హాస్పటల్ నుంచి ఈ మధ్యలో ఇంటికి వచ్చిన ఆ మిత్రునికి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అనంతరం ఫ్రూట్స్ అందించారు పేరెంట్స్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఐలపాక స్వప్న, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు పసునూరి భాస్కర్, బిర్రు కరుణాకర్, జన్ను కుమారస్వామీ, తనుగుల శ్రీవిద్య, నరుకుడు రవీందర్, యాకోబు ,తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి.

**రాయపర్తి/జనవరి 5(జర్నలిస్ట్ వార్త):**
అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కొండాపూర్ గ్రామానికి చెందిన కొండ వీరాస్వామి(65) గ్రామ శివారులోని నల్లకుంట చెరువు శిఖం పరిధిలోని తీగల గుండు ప్రాంతంలోని మడుగు లో అనుమానాస్పదంగా మృతి చెందాడు.అటుగా వెళ్తున్న గొర్రెల కాపరులు మృతి దేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి సన్మానించిన ఎంఈఓ



**రాయపర్తి/జనవరి 5(జర్నలిస్ట్ వార్త)**రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన గారే సహేంద్ర బిక్షపతి,ఉప సర్పంచ్ మచ్చ రమేష్ లను మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్,విద్యాశాఖ సిబ్బంది జెరిపోతుల యాకయ్య,ఐత శ్రీనివాస్,కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

### పాత అంజనాపురం పాలకవర్గాన్ని సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు

**కొత్తగూడెం/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** సుజాతనగర్ పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూప రాణి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు. పాతఅంజనాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం నూతన సర్పంచ్ గా నిర్మలమ్మ ఎన్నికవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిర్మల గెలుపుకు గ్రామస్తులు కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.



## పర్యావరణం-మన అస్తిత్వానికి ఆధారం,

# భవిష్యత్తుకు భరోసా

పర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న ప్రకృతి సంపద మాత్రమే కాదుబీ అది మన అస్తిత్వానికి మూలాధారం. గాలి, నీరు, నేల, అడవులు, పర్వతాలు, నదులు, సముద్రాలు, చెట్లు, జంతువులు, పక్షులుఈ సమస్త జీవజాలం కలిసి పర్యావరణాన్ని నిర్మిస్తాయి. ప్రకృతి ఇచ్చిన ఈ విలువైన సంపద వల్లనే భూమిపై జీవితం కొనసాగుతోంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవ జీవనంతో పాటు సమస్త జీవుల జీవనమూ ప్రమాదంలో పడుతుంది.

మన శరీరానికి ప్రాణవాయువు అందించే గాలి అత్యంత ముఖ్యమైనది. శుభ్రమైన గాలి లేకుండా మనిషి ఒక్క క్షణం కూడా జీవించలేడు. అయితే ఆధునికీకరణ, పారిశ్రామికీకరణ పేరుతో నేడు గాలి కాలుష్యం విపరీతంగా పెరుగుతోంది. వాహనాల పొగ, కర్మాగారాల నుంచి వెలువడే విషవాయువులు, చెట్ల నరుకుడుఇవి గాలి నాణ్యతను తీవ్రంగా తగ్గిస్తున్నాయి. దీని ఫలితంగా ఊపిరితిత్తుల వ్యాధులు, అలెర్జీలు, గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. గాలిని శుద్ధి చేసే ప్రకృతి శక్తి చెట్లకే ఉంది. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందుకే చెట్లను కాపాడటం, కొత్త చెట్లు నాటటం మన ప్రథమ కర్తవ్యంగా మారాలి.

నీరు జీవానికి ప్రాణాధారం. “నీరు ఉంటేనే జీవితం” అనే నానుడి అక్షరాలా నిజం. నదులు, చెరువులు, సరస్సులు, భూగర్భ జలాలు మన దాహాన్ని తీరుస్తాయి, వ్యవసాయానికి జీవనాడిగా నిలుస్తాయి. కానీ నేడు నీటి వనరులు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. పరిశ్రమల మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు నదుల్లో కలవడం వల్ల నీరు త్రాగడానికి అనర్హంగా మారుతోంది. ఫలితంగా కాలరా, టైఫాయిడ్ వంటి జలవాహక వ్యాధులు



**సీనియర్ జర్నలిస్ట్**
**కొట్టే లెనిన్ సుధాకర్**

వ్యాపిస్తున్నాయి. వర్షపు నీటి సంరక్షణ, నీటిని వృథ చేయకుండా వినియోగించడం, చెరువులుఉనదులను శుభ్రంగా ఉంచడం ద్వారా నీటి సంక్షభాన్ని తగ్గించవచ్చు.

నేల మనకు ఆహారం అందించే తల్లి లాంటిది. నేల సారమే వ్యవసాయానికి పునాది. కానీ రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల సారాన్ని కోల్పోతోంది. దీర్ఘకాలంలో ఇది ఆహార భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతుంది. సేంద్రియ వ్యవసాయం, సహజ సాగు పద్ధతులు నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు మన ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తాయి.

అడవులు పర్యావరణానికి ఊపిరితిత్తుల్లాంటివి. అవి వర్షపాతం నియంత్రణలో, వాతావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయి. అడవుల నాశనం వల్ల వరదలు, కరువులు, భూస?లనాలు వంటి ప్రకృతి విపత్తులు పెరుగుతున్నాయి. అలాగే అనేక జంతువులు, పక్షులు తమ సహజ నివాసాలను కోల్పోతున్నాయి. జీవ వైవిధ్యం తగ్గిపోతే ప్రకృతి వ్యవస్థ మొత్తం అసమతుల్యంగా మారుతుంది.

ప్లాస్టిక్ కాలుష్యం నేడు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారింది. ప్లాస్టిక్ కుళ్లడానికి వందల సంవత్సరాలు పడతాయి. ఇది నేలను, నీటిని కలుషితం చేయడమే కాకుండా జంతువుల ప్రాణాలను కూడా తీస్తోంది. అందుకే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ పదార్థాలు, గుడ్డ సంచులు వంటివి ఉపయోగించాలి

పర్యావరణ సంరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదుబీ ఇది ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యము. చిన్న వయసు నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంచాలి. చెట్లు నాటడం, చెత్తను వేరు చేయడం, విద్యుత్‌ను ఆదా చేయడం, సైకిల్ లేదా ప్రజా రవాణాను ఉపయోగించడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పుకు దారితీస్తాయి. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే పర్యావరణాన్ని రక్షించగలం.

ముగింపుగా చెప్పాలంటే, పర్యావరణాన్ని కాపాడటం అంటే మన జీవితాన్ని, మన భవిష్యత్తును కాపాడుకోవడమే. నేడు మనం ప్రకృతిని ఎలా సంరక్షిస్తున్నామో అదే రేపటి తరాల జీవనాన్ని నిర్ణయిస్తుంది. ప్రకృతితో సమన్వయంగా జీవించడం నేర్చుకుంటేనే భూమి సురక్షితంగా ఉంటుంది.

పర్యావరణాన్ని కాపాడితేనే భూమి మనల్ని కాపాడుతుంది ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరూ హృదయంలో నిలుపుకోవాలి.

## భీమదేవరపల్లి సర్పంచుల ఫోరమ్ ఏకగ్రీవం

### అధ్యక్షుడిగా ఎన్నికైన కేతిరి లక్ష్మరెడ్డి





**భీమదేవరపల్లి/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో సర్పంచులు మండల ఫోరమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని ముస్తఫాపూర్ బిఆర్కే ఫంక్షన్ హాల్ లో సర్పంచులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరమ్ ఎన్నిక చేపట్టారు. గాంధీనగర్ ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మరెడ్డిని సర్పంచుల ఫోరం మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరిచారు. సమావేశానికి హాజరైన సర్పంచులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్, బోయినీ మహేష్, గజ్జల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్, సంయుక్త కార్యదర్శిగా నేతల మోహన్, కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్, కొర్ర గోపాల్, వంగ తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్, కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, వూరడి భారతి జైపాల్ రెడ్డి, గూడేల్లి కల్పన తిరుపతిరెడ్డి, భూక్య సునీత, మణికంఠ, ముద్దసాని మమత సదానందం, సిద్దమల్ల రమా రమేష్, మేకల వెంకన్న, బొల్లి మానస ప్రశాంత్ గౌడ్, గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం ఆదరి రవీందర్, ఊసకోయిల ప్రకాష్, డబ్బా శంకర్, పిడిశెట్టి కనకయ్య, మాడుగుల గోపి, కంకల సమ్మయ్య మాడుగుల చింటూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సహకారంతో గ్రామాలను అభివృద్ధి పరుచుకునే విధంగా సమిష్టి కృషితో ముందుళ్దాం అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మరెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు.

## సమన్వయంతో జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా షబరీష్





**భీమదేవరపల్లి/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ షబరిష్ అధికారులను ఆదేశించారు. సోమవారం భీమదేరుపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఉత్సవాలకు సమయం తక్కువ ఉన్నందున భక్తులకు ఏర్పాటు చేసిన, చేయవలసిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో దేవాలయం తరఫున చేయబోయే ఏర్పాట్లను హనుమకొండ జిల్లా సహాయ కమిషనర్ రామాల సునీత వివరించారు. జాతరకు భక్తులు వచ్చే రోడ్లపై గుంతల పూడ్చివేత, పార్కింగ్ స్థలాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, ఎమ్మార్వో రాజేష్, ఎస్ఐ రాజు, ఎంపిడివో వీరేశం, ఎంపీవో నాగరాజు, మెడికల్ ఆఫీసర్ జ్యోతి, ఫైర్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, సిబ్బంది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అడవుల్లో చిరుత హత్య

### : స్మగ్లర్లు గోర్లు తీసుకొని పారిపోయినట్లుగా వెల్లడింపు





**ఖమ్మం బ్యూరో/తల్లాడ / జనవరి5(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం రాళ్ల బంజర అడవిలో కొద్ది రోజుల క్రితం సంచలన ఘటన జరిగింది. స్థానికులు అందించిన ఫిర్యాదుల ప్రకారం, కొన్ని స్మగ్లర్‌లు ఉచ్చుల ద్వారా చిరుతపులిని బంధించి హతమార్చారు. కొంతమంది దుండగులు చిరుతకు చెందిన అవయవాలను తీసుకొని, మిగిలిన శరీరాన్ని దహనం చేసినట్లు సమాచారం.ఈ ఘటనకు సంబంధించి డిఎఫ్ఓ సిధర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో అడవి అధికారులు పరిశీలనలు చేపట్టారు. అడవిలో సేకరించిన నమూనాలను హైదరాబాద్‌లోని ప్రయోగశాలకు పంపించి, అవి నిజంగా చిరుతపులికి చెందినవేనా అని ధృవీకరణ జరుగుతోంది.అయితే, అడవి పరిధిలో ఇలాంటి ఘోర ఘటనలు జరగడం, స్థానిక అధికారులకు తక్షణమే తెలియకపోవడం గంభీర ప్రశ్నలను రేత్తించింది. అడవి భద్రత మరియు స్మగ్లింగ్ నియంత్రణలో అధికారుల సక్రమ విధానంపై స్థానికులు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇలాంటివి ఎదురయ్యాయని, అడవి జంతువులను హతమార్చిన స్మగ్లర్లపై చర్యలు తీసుకోవడంలో లోపం ఉన్నట్టు చెప్పబడింది. రాళ్ల బంజర అడవి పరిధిలో ఉన్న అధికారులు, స్థానికులు, మరియు జనం అడవి జంతువులను కాపాడడంలో కీలక పాత్ర పోషించవలసిందిగా కోరుతున్నారు.మరిన్ని ఫిర్యాదులు మేడిపల్లి, యన్‌యస్‌పి కాలువ, సిరిపురం ప్రాంతాల్లో కూడా ఉన్నాయి. అక్కడ కొందరు వ్యక్తులు అడవి పందిని పట్టుకుని, మాంసం సహా ఇతర వస్తువులను గోప్యంగా పారవేశారు. స్థానికులు, విశ్వాసనీయ సమాచారం ప్రకారం, ఇలాంటి కార్యకలాపాలు గోప్యంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ప్రజలు అడవిలో సురక్షతంగా జీవించే జంతువులను కాపాడాలనే సంకేతం అధికారులకు ఇస్తున్నారనేది స్పష్టమవుతోంది. చట్టవిరుద్ధమైన స్మగ్లింగ్, అడవి జంతు హత్యపై తక్షణం చర్యలు అవసరమని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షంచాలని బీజేపీ ధర్నా




**రాయపర్తి/జనవరి 5(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని బంధన పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షంచాలని కోరుతూ మండల కేంద్రం లోని వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై బీజేపీ మండల అధ్యక్షడు నూనె అనిల్ ఆద్వర్యంలో సోమవారం ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలాయిల పాలనలో చిత్ర హింసలకు గురై మాన ప్రాణాలను బలిదానం చేసిన హిందువులకు నేనున్నానంటూ హిందువుల పక్షన నిలబడ్డా వ్యక్తి ఛత్రపతి శివాజీ మహరాజ్ అని అన్నారు.హిందువులు ఆరాధ్య దైవం గా భావించే ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నిప్పు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.రాష్ట్రం లో 80 శాతం ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను ఇంత వరకు శిక్షంచకపోవడం సిగ్గు చేటని అన్నారు.నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏసిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి,జిల్లా నాయకులు గడ్డం నరేందర్,వడ్లకొండ రవి, కనగంటి కృష్ణారెడ్డి,రావుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి మందపూరి రాజు, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్,తొర్రూర్ రూరల్ మండలం అధ్యక్షలు గట్టు రాంబాబు,మండల ఉపాధ్యక్షలు చిర నాగరాజు, గోరంట్ల ప్రభాకర్,పెద్దోజు వీరబ్రహ్మం,మునావత్ భద్ర నాయక్మండల కార్యదర్శి కొంగ అశోక్,మందపురి రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షలు మంచాల సుమన్ యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షలు గారే అశోక్, బిజెపి మండల నాయకులు మెరుగు శీను, సురేష్ నాయక్, యువమోర్చ నాయకులు రాసాను రాకేష్,జక్కుల సందీప్, దామోదర్, రాకేష్,సిద్దు, బండారి దినేష్,తదితరులు పాల్గొన్నారు.

# గోనె సాల్మన్ రాజుకు నామినేటేడ్ పదవి ఎమ్మెల్సీ / కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

## క్రైస్తవ సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

## సర్వసభ్య సమావేశంలో ఏఐసీసీ7 రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్





**కల్లూరు/జనవరి5(జర్నలిస్ట్ వార్త);**తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ క్రైస్తవ నాయకులు గోనె సాల్మన్ రాజ్‌కు ఎమ్మెల్సీ గానీ లేదా నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి గానీ ఇవ్వాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పి. ఎనోష్ కుమార్ అన్నారు.ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని టీజీఎం వర్షిప్ సెంటర్‌లో నిర్వహించిన అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రైస్తవ నాయకులు గోనే సాల్మన్ రాజు"1983 నుంచే కాంగ్రెస్‌కు అంకితమైన జీవితం"ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ,"గోనె సాల్మన్ రాజు 1983 సంవత్సరంలో ఎన్ఎస్యూఐ నగర ప్రధాన కార్యదర్శిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించారు. రాజకీయంగా మాత్రమే కాకుండా, సామాజికంగా, ముఖ్యంగా క్రైస్తవ సంఘాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి గోనె సాల్మన్ రాజ్" అని ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, వారి హక్కుల కోసం స్వరం వినిపించడంలో ఆయన పాత్ర విశేషమని అన్నారు. క్రైస్తవ సంఘాల సంక్షేమానికి గోనె సాల్మన్ రాజు సేవలు.క్రైస్తవ సంఘాల ఐక్యత కోసం నిరంతరం కృషిపాస్టర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలుమైనారిటీ హక్కుల పరిరక్షణసామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణయువతను రాజకీయంగా చైతన్యవంతం చేయడంవంటి అంశాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడని ఎనోష్ కుమార్ స్పష్టం చేశారు.

**"ప్రభుత్వం వెంటనే గుర్తించాలి" స్పష్టమైన డిమాండ్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్న ఎనోష్ కుమార్,ఇప్పుడు ప్రభుత్వం గోనె సాల్మన్ రాజు సేవలను గుర్తించి, ఎమ్మెల్సీగా గానీ, లేక నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిగా గానీ బాధ్యతలు అప్పగించాలి.ఇది కేవలం వ్యక్తిగత గౌరవం కాదు- క్రైస్తవ సమాజానికి ఇచ్చే గౌరవం" అని వ్యాఖ్యానించారు.క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలుక్రైస్తవ సమాజాన్ని ప్రేమించి, క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలకు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగాపాస్టర్లకు ప్రేమ విందు ఏర్పాటుచర్చిల అలంకరణకు ₹0,000 ఆర్థిక సహాయంక్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సహకారంఅందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌కు ధన్యవాదాలు తెలిపారు.సంఘటిత శక్తిగా క్రైస్తవ సమాజంఈ సమావేశం క్రైస్తవ సమాజాన్ని మరింత సంఘటితంగా మార్చే దిశగా కీలకంగా మారిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజకీయంగా, సామాజికంగా క్రైస్తవుల స్వరం బలంగా వినిపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు.నియోజకవర్గ, మండల కమిటీల ఏర్పాటుఈ సమావేశంలో సంస్థాగత బలోపేతానికి కీలకంగా నియోజకవర్గ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

**నియోజకవర్గ కమిటీ ..**

నియోజకవర్గ అధ్యక్షులుగా రెవ పి.డి. దాసుప్రధాన కార్యదర్శి పాస్టర్ డి. నతనియేలు,కన్వీనర్ రెవ యం కెనడి రాజు లను ఎన్నుకొన్నారుతెలంగాణ క్రైస్తవ సమాజానికి ఇచ్చిన న్యాయం అవుతుంది అన్న అభిప్రాయం ఈ సమావేశంలో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తపల్లి మేషక్, సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గంల నుండి ఎఐసిసి నాయకులు, దైవజనులు పాల్గొన్నారు.

# నర్సంపేట 24వ వార్డులో చీకటి రాజ్యం

**ఆరు నెలలుగా వెలుగు లేకుండా జీవిస్తున్న ప్రజలు -మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట!**

**నర్సంపేట/జనవరి5(జర్నలిస్ట్ వార్త):**

నర్సంపేట పట్టణంలోని 24వ వార్డు ప్రస్తుతం చీకటి రాజ్యంగా మారింది. గత ఆరు నెలలుగా ఒక్క వీధిలైట్ కూడా వెలగకపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. అయినా మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.వీధిలైట్లు లేవని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం. ప్రజల భద్రతను గాలికొదిలేసిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ వీధి పూర్తిగా గాఢాంధకారంలో మునిగిపోయింది. "పన్నులు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తారూ సమస్యలు పరిష్కరించడంలో మాత్రం చేతులు దులుపుకుంటారు" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం పడగానే ఆ ప్రాంతం భయానకంగా మారుతోంది. నిత్యావసర సరుకుల కోసం బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి. వీధుల్లో పాములు సంచరిస్తుండటంతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనకు



గురవుతున్నారు.

వీధిలైట్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం పెరిగిపోయిందని, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అయినా మున్సిపాలిటీ అధికారులు మాత్రం స్పందించకపోవడం



అనుమానాలకు తావిస్తోంది.

ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని 24వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని స్పష్టంగా హెచ్చరిస్తున్నారు.

# నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

**శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేత**



**నర్సంపేట/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్నూ రమేష్ చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని వారు అన్నారు అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు అదేవిధంగా 2018లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని వారు కోరారు . సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు అద్దె భవనంలో నడుస్తున్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రత్యేకంగా మహిళలకు హాస్టల్ నిర్మించి వసతి కల్పించాలని కోరారు. లేనియెడల ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెనీష్, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**-సర్పంచ్ పెరిక . నాగేశ్వర రావు**



**తల్లాడ/జనవరి5(జర్నలిస్ట్ వార్త):**మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ఇటీవల శబరిమల వెళ్ళి అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం సోమవారం తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ కి రావడం జరిగింది.గ్రామ పంచాయితి సెక్రెటరీ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది ల తో పంచాయితీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు మాట్లాడుతూ తల్లాడ ప్రజల నాయకుల సలహాలు సూచనల ప్రకారం మేజర్ గ్రామ పంచాయితీ నీ అభివృద్ధి పదంలో ఉండేలా కృషి చేస్తానని,నాతో పాటు పాలకవర్గం కూడా అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామం లో ఉన్న సమస్యలను కూడా వాటిని త్వరితగతిన పరిష్కారం అయ్యే విదంగా కృషి చేస్తానని అన్నారు. నాయకులు, వార్డు మెంబర్లు సర్పంచ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు, టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మ రెడ్డి, వార్డు సభ్యులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, కమాల్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిమెట్ల శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మానసిక వికలాంగులు



**మధిర/జనవరి5(జర్నలిస్ట్ వార్త):**ఇంగ్లాండ్ దేశం లోమాంచెస్టర్ సిటిలో ఉంటున్న గుడిమెట్ల రామ నర్సింహం పల్లవి కుమారుడు గుడిమెట్ల శ్రీరామ్ జన్మదినము సందర్భంగా వారి తాతపుల్లఖండం సత్యనారాయణ మూర్తి కల్పన మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. గుడిమెట్ల శ్రీరామ్ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ, నీవు విద్య యందు మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము ఈ అన్న వితరణ కార్యక్రమంలో సామాజిక సేవకులు విశ్రాంత ఎంపీడీవోమాధవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు. సత్యనారాయణ మూర్తి కల్పన గారు మీ మనుమడు శ్రీరామ్ పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని, వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ




**వైరా/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయిబాబా మందిరం లో వైరా లయన్స్ క్లబ్అధ్యక్షులు వై. బుచ్చి రామ రావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదగా ఇందిరమ్మ కాలనీ కి చెందిన నిరుపేద మహిళ కు కుట్టు మిషన్ నుఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీతో కూడిన కుట్టు మిషన్లను అనేక మందికి అందించామని ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల హక్కుల కోసం సంఘాలే ఆయుధం!

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

## -టీఎన్జీవోస్ నేతల డిమాండ్





**వర్ధన్నపేట/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాలనలో కీలకమైన పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఉద్యోగ సంఘాలు పోరాట పంథాను అవలంబించాలని టీఎన్జీవోస్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదని స్పష్టం చేశారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శులు గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, జాయింట్ సెక్రటరీ సునీత నాయర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పని చేయించడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే వారని, అలాంటి ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధతతో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా సంక్షేమ పాలన సాధ్యం కాదని, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి భానుప్రకాశ్, వర్ధన్నపేట అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి రవికుమార్, విజేందర్, టి. గణేష్, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ అరుణోదయ, యాకుబ్, ఎండి. సలీం, శంకర్ నాయక్ పాల్గొన్నారు. అలాగే వర్ధన్నపేట కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ మండల అధ్యక్షుడు కొండేటి మధు, కార్యదర్శి దడిగ లక్ష్మణ్, కొండేటి భాస్కర్, వినోద, స్వాతి, రాజ్యలక్ష్మి, దివ్య, శైలజ, అరుణ, రాజు తదితరులు హాజరయ్యారు.

# బంగ్లాలో ఆగని హిందువుల హత్య

## మరో యువకుడిని కాల్చి చంపిన దుండగులు

ఢాకా,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హత్యాకాండలు ఆగడం లేదు. సోమవారం సాయంత్రం 5ప్రాంతంలో అందరూ చూస్తుండగానే మరో హిందూ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందగా, దుండగులు పరారయ్యారు. బంగ్లాదేశ్‌లోని జస్సోర్ జిల్లా కేశబ్పూర్ ఉపజిల్లా వార్డు నెంబర్-17లోని కొపలియా బజార్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మృతుని కేశబ్పూర్ ఉపజిల్లాలోని అరువా గ్రామానికి చెందిన రాణాప్రతాప్ (45)గా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, మార్కెట్‌కు వచ్చిన రాణాప్రతాప్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలిసిన మణిరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆఫీసర్ ఇన్‌చార్జి రజివుల్లా ఖాన్ తెలిపారు. కొద్దికాలంగా దేశవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తరహా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గత మూడు వారాల్లో ఇది ఐదవది.

------

# సభను తప్పుదోవ పట్టించిన సీఎం

## స్పీకర్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

హైదరాబాద్,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త)**:, సీఎం రేవంత్‌రెడ్డిపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. నదీ జలాలపై చర్చ సమయంలో సభను తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ సభాహక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ సూచన మేరకు ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు అందజేశారు.

# సాహితీ ఇన్‌ఫ్రాటెక్ మోసం 3వేల కోట్లు

## ప్రీ లాంచ్ పేరుతో ప్రజలకు కుచ్చుటోపి

హైదరాబాద్,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):**రియల్ ఎస్టేట్ పేరిట భారీ మోసానికి పాల్పడ్డ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు నాలుగేళ్ల విచారణ అనంతరం మొత్తం రూ. 3000 కోట్ల రూపాయల స్కామ్‌గా దీనిని తేల్చారు. ప్రీ లాంచ్ ఆఫర్' పేరుతో అతి తక్కువ ధరకు ఎ÷-లాట్లు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ వేలాది మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు సాహితీ యాజమాన్యం. ఈ కేసులో మొత్తం 64 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 17 కేసులు ఉన్నాయి. ఈ 17 కేసుల్లో రూ. 500 కోట్లు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కంపెనీ యాజమాన్యంలోని సాహితీ లక్ష్మీనారాయణ వసూలు చేసిన డబ్బులను సొంత ప్రయోజనాలకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసిన అఅ÷ూ టీం, పలు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ స్కాం వల్ల వేలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. బాధితులు గతంలో ధర్నాలు, నిరసనలు చేశారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మిగతా కేసుల్లోనూ త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని అధికారులు తెలిపారు.

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

## 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం

## సుప్రీంలో తెలంగాణ వాదనలు

న్యూఢిల్లీ,**జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరపున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు.

# వైరా మూడో వార్డులో 10 లక్షల వ్యయంతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ ఉప చైర్మన్ బొర్రా రాజా...





**వైరా/జనవరి5(జర్నలిస్ట్ వార్త);** మున్సిపాలిటీ పరిధిలో ని మూడో వార్డులో ఎమ్మెల్యే సుమారు పది లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే వార్డులోకి రాగానే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు అనంతరం శిలాఫలకం వద్ద కొబ్బరికాయలు కొట్టి డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు అయినా మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు శిలం నర్సిరెడ్డి ఎదునూరి సీతారాములు రాష్ట్ర మార్క్ ఫైట్ మాజీ ఉప చైర్మన్ బొర్రా రాజా టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుఎఎంసి చైర్మన్ బొల్లా గంగారావు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ ఉయ్యూరు నాగేశ్వరరావువైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య సురభి శీను ఉయ్యూరు సత్యనారాయణ అంబటిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు

# రెండు స్కూల్ బస్సులు సీజ్

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు -వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్






**వైరా/జనవరి5(జర్నలిస్ట్ వార్త):** విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5 రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు స్కూలు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ వైరా రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# 'సాఫ్ట్ స్కిల్స్' సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం

## విద్యార్థుల ఉపాధి అవకాశాలే లక్ష్యం - ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్






**నర్సంపేట/జనవరి5 (జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ సర్టిఫికేట్ కోర్సును సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ ఇంగ్లీష్ విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. దినకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. సోమయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, నేటి ఉద్యోగ విపణిలో కేవలం అకడమిక్ మార్కులే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సాఫ్ట్ స్కిల్స్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. స్పష్టంగా మాట్లాడటం, ఎదుటివారి మాటలను శ్రద్ధగా వినడం వంటి నైపుణ్యాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ పి. దినకర్ మాట్లాడుతూ, విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడే అలవాటు పెంచుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి సాఫ్ట్ స్కిల్స్ వెన్నెముకలాంటివని, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఈ కోర్సు ఎంతగానో దోహదపడుతుందని ఉదాహరణలతో వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. సోమయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ కోర్సును ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది ట్యాలీపై ఉచిత కోర్సును విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఈసారి నిర్వహిస్తున్న 30 రోజుల సాఫ్ట్ స్కిల్స్ కోర్సులో వ్యక్తిత్వ వికాసం, టైమ్ మేనేజ్‌మెంట్, గ్రూప్ డిస్కషన్స్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. బి. సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. కె. సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. కమలాకర్, అధ్యాపకులు డా. భద్రు, గణేష్, డా. పూర్ణచందర్, డా. సంధ్య, రుద్రాణి, రజిత, గ్లోరీ మాధవి, నిజాం, సతీష్, రాకేష్, దివ్య, స్వప్నతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వర్ధన్నపేట మండలం ఇల్లంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 విద్యా సంవత్సరంకు చెందిన పూర్వ విద్యార్థులు

















**వర్ధన్నపేట/జనవరి 5(జర్నలిస్ట్ వార్త);** వర్ధన్నపేట మండలం ఇల్లంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 100 మంది విద్యార్థులు 25 ఏండ్ల తరువాత (సిల్వర్ జూబ్లీ) తిరిగి ఒకరినొకరు కలుసుకుని, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరేశారు. విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు చిన్ననాటి అల్లరి, తోటి విద్యార్థులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుని ఆనందంలో మునిగిపోయారు. విభిన్న రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ యోగక్షేమాలను, కష్టసుఖాలను పంచుకుంటూ, “మన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే కాదు, కష్టసుఖాలను కూడా పంచుకుందాం” అనే సూత్రాన్ని ప్రదర్శించారు. అమెరికాలో స్థిరపడిన నాంపల్లి రవీందర్ కోసం పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి, విద్యార్థులు వీడియో కాల్ ద్వారా ముచ్చటించినందుకు ఉపాధ్యాయులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాక, అమ్మాయిలు అంత అక్కచెల్లలాగా గాజులు వేసుకుని, అందరిని ఒక కుటుంబంలా కౌగిలించి ఆత్మీయంగా కష్టసుఖాలను పంచుకునే వాతావరణాన్ని సృష్టించారు. హెడ్ మాస్టర్ జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రకాష్ రావు, సుధాకర్, శ్రీనివాస చారి, నరసింహాస్వామి, మల్లయ్య, దయాకర్, శ్రీనివాస చార్యులు, రాజేంద్రప్రసాద్, ఈ సందర్భంగాస్కూల్ టీచర్ మాట్లాడుతూ, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తించుకుని, పూర్వ విద్యార్థులను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకపల్లి కనకాచారి, మునుకుంట్ల సంతోష్, బోయిన కుమారస్వామి, బోడిద అజిత్ కుమార్, కొండేటి భాస్కర్, నాంపల్లి హేమలత స్రవంతి, నల్ల స్వప్న, జోగుల కుమారస్వామి, బిర్రు కరుణాకర్, సామ్ రాజ్, సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

















